# రిక్షా అయ్యర్లు

సరోజ

రైలు దిగిన శతాంజలి నాలుగు వైపులా చూసింది. ఏమిటో... నలభయ్యేళ్లకు సెలవు మీద తను ఇండియా రావడం. అందులోనూ ఈ వూరు రావటం, మనస్సులో రకరకాల జ్ఞాపకాలూ, మంచీచెడుల అలజడులూ. స్టేషన్లో ఎవరూ కూలివాళ్లు కానీ, రిక్షాలు కానీ, మరే విధమైన వాహనాలు కానీ ఏమీ కనబడలేదు.

మెల్లిగా నడుస్తూ రైలు కట్టకు అవతల వున్న మొగలి పొదలవైపు వెళ్లాలనుకుంది. చిరుచీకటి అలముకోవటం వల్ల అక్కడక్కడా దీపాల వెలుగు కనబడుతోంది. శతాంజలి అనుకుంటోంది. ఒకప్పుడు ఒంటరితనమంటే భయం. కానీ ఈ నాడు అదే ఒంటరితనం కోసం ఎదురుచూస్తూ, అవకాశం వచ్చినప్పుడల్లా వినియోగించుకుంటోంది.

మొగలి పొదల పరిసరాలు మంచి వాసనలందిస్తున్నాయి.

ఇంకా కొంత దూరం వెళ్లిన తరువాత మామిడి, జీడిమామిడి తోటల మధ్యలో పూరి ఇంట్లో ఉండే శేషయ్య ఇంటికి వెళ్లాలనిపించి, ఇంకా ఇంకా దూరం నడిచింది.

ఆ ఇల్లు ఇప్పుడు గతంలోలాగా పూరిల్లు కాదు. ముచ్చటగా మూడంతస్థుల భవనం. సంతోషంగా తలుపు తట్టింది శత.

"ఎవరో తలుపు కొడ్తున్నారు తియ్యరా!" అన్న మాటా, "అదేమిటో కాలింగ్ బెల్ కనబడదా వచ్చినవాళ్లకు?" అన్న ప్రశ్న బయటికి వినబడుతూనే ఉన్నాయి. కొద్ది సేపటికి ఎవరో తలుపుతీసి అడిగారు, "ఎవరు కావాలండి?" అని.

"శేషయ్య."

"మీరు..."

"నా పేరు శతాంజలి..."

"రండి రండి... నాన్నగారు ఎప్పుడూ మీ గురించి చెప్తుండేవారు. ముందుగా తెలిస్తే స్టేషనుకొచ్చే వాణ్ని షేడం! అసలే ఈ ఊరు సరైంది కాదు. అందులో మీలాంటివారు వొంటరిగా ఆ పాడుపడ్డ రైల్వే స్టేషన్లో దిగిరావటం క్షేమం కాదు" అతను ఇంకా ఏదో అనబోతుంటే... "పర్వాలేదు ఇప్పుడు నాకు భయమేమిటిలే" అంటూ నవ్వింది శత. "నీ పేరేంటి బాబూ?"

"భావరాజండి."

"భావరాజు, భావరాజు" ఉప్పొంగిపోయింది శత మనస్సు. "మా నాన్నగారి పేరు కూడా అదే..."

"ఔనండి, అందుకే మా నాన్న నాకా పేరు పెట్టారండి. మీ నాన్న గారి దయ వల్లే మా నాన్న పెరిగి పెద్దవాడై, కాస్తోకూస్తో చదువుకుని, కాయకష్టంతో పైకి వచ్చినందువల్లనండి."

"ఇంతకీ మీ నాన్నెక్కడ?"

"పైనున్నారు రండి" అని మెట్లెక్కటం మొదలుపెట్టాడు భావయ్య.

మంచం మీద ఒక మూల ముడుచుకుని పడుకున్నాడు శేషయ్య. శరీరంలో ఏ మాత్రం శక్తి లేదు.

మాట పడిపోయింది. కళ్లల్లో ప్రాణాలు పెట్టుకుని వున్నాడు. ఆయన మూగభాష అర్థమైన భావయ్య, కాగితం, కలం తెచ్చి ఇచ్చాడు. అతికష్టం మీద రెండు వాక్యాలు రాయగలిగాడు శేషయ్య.

"అమ్మా గుర్తు పట్టాను తల్లీ! భగవంతుడి పిలుపు వినబడుతోందమ్మా నాకు."

శత, శేషయ్య చెయ్యి తన చేతిలోకి తీసుకుంది. ఆయన కళ్లు ధారగా వర్షించాయి. శత కళ్లు కూడా నీటితో నిండాయి. అక్కడే వున్న కుర్చీలో ఆయన చెయ్యి పట్టుకుని అట్లాగే చాలా సేపు కూర్చుంది. ఆమె ఆలోచనల్లో కృష్ణదేవరాయలు, పెద్దనల మైత్రి, అట్లాగే తన తండ్రి భావరాజు, శేషయ్యల స్నేహం...

శేషయ్య భార్య జాలమ్మ నెమ్మదిగా మెట్లెక్కి వచ్చింది. వెనుకనే వంట మనిషి శతకు భోజనం, శేషయ్యకు కొంచెం గోధుమ జావ తెచ్చింది. శతకు తినాలనిపించకపోయినా మర్యాదకు తినవలసి వచ్చింది.


శేషయ్య కొడుకు 'బ్రహ్మార్పణం' చదివాడు. జాలమ్మ కొద్దికొద్దిగా జావ చెంచాతో ఆయన నోట్లో పోసింది. ఆయన ఇంక వద్దని సంజ్ఞ చేశాడు.

అది అలవాటైన భావయ్య, కళ్లు మూసుకుని "అహం వైశ్వానరో భుత్వా, ప్రాణినా దేహమాశ్రితః..." చదివి.. కళ్లు నీళ్లతో నిండుతుంటే, చొక్కాతో తుడుచుకుంటూ తండ్రి చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు.


రాత్రి పదిగంటల వరకూ అక్కడే గడిపి మూడో అంతస్థులో తనకు యిచ్చిన గదిలో నిద్రపోయింది శత.

మర్నాడు పొద్దున తొమ్మిదిన్నరకు శతాంజలి కాలకృత్యాలు తీర్చుకుని కాఫీ తాగి మోటుపల్లి వెళ్లాలని బయలు దేరింది. భావయ్య తోడు వస్తానన్నా వినకుండా బయల్దేరింది.

చీర కుచ్చిళ్లు చేత్తో పట్టుకుని కుందేరు దాటింది. మోటుపల్లి ఎంత మారిపోయింది! తన చిన్నతనంలో సముద్రస్నానానికి వెళ్లి,



# మీ చెవులిక పదిలమే!



విమానాశ్రయం పరిసరప్రాంతాల్లో మీరు నివసిస్తున్నారా? చెవులు చిల్లులు పడే శబ్దాల్ని వినివినీ వినిగిపోయారా? అయితే మీకో శుభవార్త మున్ముందు మీకు ఇటువంటి సమస్యలు ఎదురుకావు. ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారా? ఇందులో ఆశ్చర్యపడాల్సిన పనేమీ లేదండీ. అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం వారు మూడేళ్లపాటు నిరంతరం పరిశోధనలు జరిపి చప్పుడు చేయని ప్యాసింజర్ జెట్ విమానానికి రూపకల్పన చేశారు. సైలెంట్ జెట్‌గా దీనికి నామకరణం చేశారు. దీని నుంచివెలువడే శబ్దం స్థాయి ఎంతనుకున్నారు. కేవలం వాషింగ్ మెషిన్ చేసే శబ్దం పరిణామంలోనే ఉంటుందట. 215 మంది ప్యాసింజర్లను గమ్యానికి చేరుస్తుంది. విమానాలు విమానాశ్రయంలో దిగే సమయంలో, తిరిగి ఆకాశంలోకి ఎగిరే సమయంలో విపరీతమైన శబ్దం చేస్తుండడం చిన్నప్పటి నుంచి గమనిస్తూనే ఉన్నాం. ఇది విమానయానపరిశ్రమలో కీలక మలుపు కానుందని నిపుణులు చెబుతున్నారు.

**నిశ్శబ్ద విమానాలపైనే దృష్టి**

విమానాయాశ్రయాల పరిసరప్రాంతాలలో నివసించేవారి నుంచి నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బోయింగ్ కో, ఎయిర్ బస్ సంస్థలు నిశ్శబ్ద విమానాలపైనే దృష్టిని సారించాయి. ఇవే కాకుండా యునైటెడ్ టెక్నాలజీస్ కార్పొరేషన్, రోల్స్‌రాయిస్ పిఎల్‌సిలు సైతం ముందుకొచ్చాయి. సాధారణంగా విమానాల తయారీలో అనుసరించే ట్యూబ్ అండ్ వింగ్ తరహా పద్ధతులకు స్వస్తి పలికి విమాన ప్రయాణం కొనసాగే సమయంలో కుదుపులు ఏర్పడినపుడు వచ్చే శబ్దాన్ని నిరోధించే విధానానికి ఈ సంస్థలు రూపకల్పన చేశాయి. ఇందులో సెంట్రల్ వర్టికల్ స్టెబిలైజర్ స్థానంలో విమానాల రెక్కల్లో స్టెబిలైజర్లను వినియోగించారు. బోయింగ్ 767 సైజులో ఉండే ఈ విమానం పొడవు 222 అడుగులు. ఈ విమానానికి కొన్ని ప్రత్యేకత లున్నాయి. నెమ్మదిగా వెడుతున్న సమయంలో నిలబడగలదు. ఎటువంటి శబ్దాలను బయటికి రానీయకుండానే రన్ వేపై దిగుతుంది. ఇది వింగ్ ఫ్లాప్స్‌ను ఉపయోగించదు. ప్రస్తుతం వాడుకలో ఉన్న జెట్ విమానాలకు వుండే వింగ్ ఫ్లాప్స్ కారణంగానే చెవులు బద్దలయ్యేలా శబ్దం కలుగుతుంది. ఈ విమానాల్లో ఇంధనవినియోగం కూడా స్వల్పంగా ఉంటుంది. ప్రస్తుతం వాడుకలో ఉన్న విమానాలకు రెండు ఇంజనులు ఉంటాయి. ఒకటి మొరాయించినా రెండో ఇంజన్‌ను వినియోగించుకునే వీలు ఉంది. కాగా ఇక మార్కెట్‌లోకి రానున్న ఈ సైలెంట్ జెట్లకు, మధ్యభాగంలో మూడు ఇంజన్‌లు ఉంటాయి. రెక్కల సాయంతో ఇవి గాలిని లోపలికి తీసుకోగలుతాయి. ఫలితంగా వీటి నుంచి వెలువడే శబ్దం స్థాయి స్వల్పపరిణామంలో ఉంటుంది.



**-కొల్లూరి సత్యనారాయణ**

వీరభద్రుణ్ని దర్శించుకుని, రాములవార్ని సేవించి, మోటుపల్లి నాయనమ్మ ఇంట్లో భోంచేసి వెళ్లేవాళ్లు.

ఇప్పుడు ఆ మనుష్యులూ లేరు, ఆ అనురాగాలూ లేవు. అంతా ఒక్కొక్కటిగా చరిత్రలో కలిసిపోతోంది. తనకు తెలిసిన మొహం ఒక్కటీ కనిపించలేదు. తాటి ఆకుల ఇళ్లు ఒక్కటి కూడా లేవు. అన్నీ డాబాలు. సాయంత్రం వరకూ అటూ ఇటూ నడిచి సముద్రతీరంలో కాసేపు గడిపి, దేవాలయాలు చూసుకుని సాయంత్రానికి శేషయ్య ఇంటికి వెళ్లింది.


శేషయ్య ఇంటి ముందు రిక్షా పూల పాన్పులా అలంకరించి వుంది. ఒకరిద్దరు పురోహితులు "వ్యాసం వసిష్ఠనప్తారం" అంటూ విష్ణుసహస్రనామస్తోత్రం చదువుతున్నారు.

"ఒరే అయ్యప్పా, అట్టా ఏడుస్తూ కూర్చుంటే పనెట్లా అవుతుందిరా? లే ముందు" అంటున్నారెవరో.

"ఒరే, ఇన్నేళ్లు నిన్ను సాకి చదువు చెప్పిచ్చి, పాణం అంతా నీ మీదే పెట్టుకున్నాడ్రా ముసలోడు, లేరా లే కళ్లు తుడుచుకో" ఇంకొకరి మాట.

"కడుపున పుట్టిన కొడుకు లిద్దరూ తెల్ల పిల్లనీ, నల్లపిల్లనీ చేసుకుని, ఏ నాడూ అమ్మా, నాయనా ఎట్లా వున్నారో ఒక్క నాడైనా మన దేశం వెళ్లి చూసొద్దామనే ఇంగితం లేనివాళ్లయిపోయారు. చివరికి భగవంతుడు ఈ అయ్యప్పను పంపించాడు. ఇంక జాలమ్మను కూడా వీడే కడతేర్చాలి."

"ఋణానుబంధం అంటే ఇదే మరి! పదిహేనేళ్ల కిందట ఇదే రిక్షాలో ఎక్కి ఒంగోల్లో కలెక్టరాఫీసుకి ఏదో పనుండి వెళ్లాడు, మన శేషయ్య. ఈ పిల్లాడు కష్టపడి రిక్షా తొక్కి కుటుంబాన్ని పోషించి తను చదువుకోవటం విని.. వాళ్ల కుటుంబానికి తను సహాయం చేస్తానని చెప్పి వీణ్ని తీసుకొచ్చాడు. ఎం.కాం. దాకా చదివిచ్చాడు. మాట తప్పకుండా వాళ్ల కుటుంబానికీ సహాయం చేశాడు. శేషయ్య లాంటి మనిషి మామూలుగా కనిపించడు. ఆయన మంచంలో పడినప్పటి నుంచీ ఈ పిల్లవాడు కూడా కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు."



మౌనంగా కన్నీళ్లతో, ఆశ్చర్యంతో ఈ మాటలన్నీ వింటూనే ఉంది శతాంజలి.

తనకు, ఇండియాలో ఓల్డేజ్ హోమ్ లో వుండాలి భవిష్యత్తులో అని ఆలోచన. ఈ తోటా, ఈ పరిసరాలు, ఆప్యాయతను పంచే ఈ మనుష్యులు ఇంతకంటే ఇంకే కావాలి! తన దగ్గరున్న డబ్బుతోనూ, మరి కొంత బ్యాంకు లోన్ తీసుకుని, శేషయ్య పేరుతో తనే ఒక వృద్ధాశ్రమం నడిపితే బాగుంటుందేమో! ఇక్కడైతే భావయ్య, జాలమ్మల సహాయం కూడా వుంటుంది!

తనకెలాగూ పిల్లలతో అంత సామరస్యం కుదరటం లేదు. తను ఆయన్ని ఇండియా రమ్మని ఎంత అడిగినా ససేమిరా రానన్నారు. బహుశా ఈ తోడూ, ప్రశాంతత ఒక్కసారి చూస్తే వస్తారేమో? ప్రయత్నించాలి.

శతాంజలి ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ జాలమ్మ, భావయ్య పెద్దపెట్టున ఏడుస్తూ తలాంచుకోవటం, నలుగురూ వాళ్లను ఓదార్చటం. శేషయ్య భౌతికకాయాన్ని అలంకరించిన రిక్షాలోకి తరలించటం.. అన్నీ క్షణాల్లో జరిగిపోయాయి.

"ఋణానుబంధం అయ్యప్ప (భావయ్య) దే కాదు నాది కూడా. లేకపోతే శేషయ్యను వెదుక్కుంటూ ఈ టైమ్‌లోనే నేనెందుకొస్తాను! శేషయ్య నన్ను చూడటానికి కళ్లల్లో వత్తులు వేసుకున్నట్లు వుండి ఆ వత్తులు ఈ రోజే ఆరిపోవటం ఎందుకు జరుగుతుంది!" అనుకుంది శతాంజలి. ●